సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యాదయ్య

షాబాద్, జూలై 20, ప్రభాతవార్త : రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నగరంలోని ముఖ్యమంత్రి నివాసంలో శనివారం పుష్పగుచ్ఛం అందించారు. అలాగే చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని సీతారాపూర్, చందన్‌వెల్లి, హైతాబాద్, మాచన్‌పల్లి ఇండస్ట్రియల్ పార్కుల్లో భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయ్యాక ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్యతోపాటు కాంగ్రెస్ నాయకులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పైలెట్ ప్రాజెక్టుగా సమీకృత గురుకులాలు : కడా ప్రత్యేకాధికారి

కొడంగల్, జూలై 20ప్రభాతవార్త తెలంగాణా రాష్ట్రంలోని కొడంగల్‌లో ఒకే వేదికపై అన్న గురుకులాలు తీసుకొని వచ్చే పైలెట్ ప్రాజెక్టును చేపడుతున్నారని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గం మదిరలో ఒకే వేదికపై అన్ని గురుకులాలు తీసుకొని వచ్చే పైలెట్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరీ చేసిందని తెలిపారు. అందులో భాగంగా శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో ఒకే ప్రదేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులలను కలిపి ఉండేలా నిర్మాణం చేసేం దుకు అర్కిటెక్చర్ పరిశీలించినట్లు తెలిపారు. బెంగుళూరుకు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన మనోజ్ తన బృంధం సభ్యులతో కలిసి 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఒకే ప్రాంగణంలో అన్న గురు కులాలు(ఎడ్యూకేషన్ హబ్)గా తీర్చిదిద్దే విధంగా ఈ డిజైన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. డిజైన్ పూర్తి అయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించిన అనంతరం పనులు ప్రారంభమవుతాయని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంత్, సర్వేయర్ మురళీధర్‌చారీ పాల్గొన్నారు.

ధరణిలో చేపడుతున్న పనులపై రెవెన్యూ అదికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్

ధరణి పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పరిగి, జూలై 20, ప్రభాతవార్త: రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ధరణి పెండింగ్‌లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం పరిగిపట్టణ కేంద్రంలోని వెంకటసాయి శివశక్తి రైస్ మిల్స్‌ను ఆదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్‌మిల్లర్లు లక్ష్యాలకు అనుగుణంగా సిఎంఆర్‌ను వేగవంతం చేయాలన్నారు. ఎఫ్ సిఐకి ఇచ్చిన గడువులోగా సిఎంఆర్‌ను చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మిల్లర్లకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ధరణిలో చేపడుతున్న పనులపై రెవెన్యూ అదికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ భూములకు సంబంధించి చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. భూముల విస్తీర్ణంలో ఏవైనా తప్పులు దొర్లినట్లయితే రైతుల ద్వారా తీసుకున్న రఖాస్తులను పరిశీలించి సరి చేయాలని ఆయన తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ తోపాటు తహసీల్దార్ ఆనందరావు పొరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ సుగణలు ఉన్నారు.

కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు : కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపిడివో కార్యాలయాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ పనుల నిమిత్తం ,సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐడిఓసి (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ,సబ్సిడి గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాటు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్‌లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10 : 30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్‌లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినం యోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ ,ఎల్‌పిజి కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది : ఎమ్మెల్యే

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, జూలై 20. ప్రభాతవార్త : సమాజంలో పవిత్రమైన వృతి ఉపాధ్యాయ వృత్తిఅని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. శనివారం మండల పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తపేటలో విధులు నిర్వహిస్తున్న బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా వీడ్కోలు సమావేశం జిల్లా పరిషత్ పాఠశాల కొత్తపేట గ్రామంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిచారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని సమాజానికి భావిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజానికి విద్యను బోధించే పాఠశాలకు మంచిపేరుతేవాలని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ తప్పనిదని కాబట్టి ఇక్కడ ఎలా విధులు నిర్వహించారో మరో పాఠశాలల కూడా అలాగే పని చేసి మరింత ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌సాగర్ శ్రీనివాస్‌రావు సాయి ప్రసాదం శిరీష శశికళ కవిత సుజాత అబ్దుల్ బారి రామ్ శంకర్ రాజుతోపాటు గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ మాజీ ఉపసర్పంచ్ నవీన్‌కుమార్ మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జంతు కళేభరాలతో ఉత్పత్తుల తయారీ

పరిసర గ్రామాల్లో విస్తరిస్తున్న దుర్గంధం

అధికారుల అలసత్వం.. ప్రజలకు రోగాల సంకటం

కంపెనీ వద్ద ఆందోళన చేస్తున్న సమీప గ్రామాల ప్రజలు

వికారాబాద్, జులై 20, ప్రభాతవార్త: మన ప్రాంతానికి పరిశ్రమ వస్తుంది అంటే ఈ ప్రాంత నిరుద్యోగులు ఎంతో సంతోషపడతారు. ఎంతో మంధి నిరుద్యోగ యువకులకు ఉపాధి లభిస్తుందని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారు. కంపెనీలు ఏర్పాటు చేస్తే ఉపాధి లభించడంతో పాటు ప్రత్యామ్నాయంగా చిరు వ్యాపారులు సైతం లాభపడే అవకాశం ఉంటుంది. గత 10 సంవత్సరాల క్రితమే ఓ కంపెనీ వెలసినా..ఇక్కడి ప్రజలకు ఉపాధి మార్గాలు లభించలేదు. ఉపాధి మాట అటుంచితే కంపెనీ నుంచి వెలువడే గలీజు వాసనతో చుట్టూరా గ్రామాల ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఇదేమిటని చుట్టూర గ్రామాల ప్రజలు ఆరా తీస్తే..కంపెనీలో గలీజు దందాకు కంపెనీ యజమాన్యం తెరలేపింది. కంపెనీలో పని చేసేందుకు స్థానికులకు అవకాశం ఇస్తే ఎక్కడ తమ బాగోతం బయటపడుతుందోనని..స్థానికేతరులతో నే గలీజు దందా చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ గలీజు దందా కంపెనీ ఎక్కడో లేదు. వికారాబాద్ జిల్లా ధారూరు మండలం దోర్నాల్ గ్రామ శివారులో ఉంది. గత పది సంవత్సరాల క్రితం దోర్నాల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 113 సర్వే నెంబరులో 'మరియా ఫీడ్' దాణా కంపెనీని నగరానికి చెందిన బడా నవాబు స్థాపించడం జరిగింది. దాణా కంపె నీ పేరుతో స్థాపిం చినప్పటికీ నాటి నుంచి నేటి వరకు స్థానిక యువతకు మాత్రం కంపెనీలో ఉపాధి అవకాశాలు లభించలేదు. దానికి ముఖ్య కారణం లేకపోలేదు. కంపెనీ లో స్థానికులకు ప్రవేశం ఉంటే తన గలీజు దందా బయట పడుతుందని కంపెనీ యాజమాన్యం భావించింది. దీంతో స్థానిక యువతకు కంపెనీలో ఎలాంటి ఉపాధి అవకాశాలు కంపెనీ యాజమాన్యం కల్పించలేదు. దాణా ఉత్పత్తుల పేరుతో కంపెనీ స్థాపించినప్పటికి జంతు కళేభరాలను సుదూర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి కంపెనీలో మరిగిం చి నూనె తయారు చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇలాంటి అక్రమ వ్యాపారం జరుపుతున్నట్లు చుట్టూర గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో చుట్టూర గ్రామాల ప్రజలు రాత్రి వెళల్లో కంటి నిండ నిద్ర పోలేని పరిస్థితి నెల కొంది. కం పెనీ నుంచి వెలువడే దుర్వాసనతో దోర్నాల్, అంపల్లి, నాగారం, రాస్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారు.



రాజకీయ అండదండలతోనే కంపెనీ నిర్వహణ

కంపెనీలో ఇంతటి గలీజు దందా జరుగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కంపెనీ యాజమాన్యానికి రాజకీయ అండదండలు మెండుగా ఉన్నాయని చుట్టూర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కంపెనీ నుంచి వెలువడే దుర్వాసన, ఇతర వ్యర్థాల కారణంగా గ్రామాల్లో ఉండలేక పోతున్నామని, చు ట్టూర ఉన్న పొలాల్లో వ్యవసాయం చేయ లేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రతి యేటా మండల పరిష త్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు చేసిన రెండు.. మూడు రోజులు అధికారులు వచ్చి హడా విడి చేసి తర్వాత మౌనం వహిస్తారని ఆయా గ్రామాల ప్రజలు నిట్టూరుస్తున్నారు. కంపెనీ వారు ఇచ్చే మమూళ్ళకు దాసోహం అంటున్నారు తప్ప.. ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడే కంపెనీ యాజమాన్యం పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి జంతు కళేబరాలతో గలీజు దందా నిర్వహిస్తున్న మరియా ఫీడ్ కంపెనీ అనుమతి రద్దు చేసి, మూసి వేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కంపెనీపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తాం

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్

దోర్నాల్‌లో కంపెనీ నుంచి వెదజల్లుతున్న దుర్వాసనపై ఆయా గ్రామాల ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ, పొల్యూషన్ బోర్డు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా కంపెనీని సందర్శించడం జరిగింది. ఇం దులో ముఖ్య పాత్ర పొల్యూషన్ బోర్డు అధికారులకే ఉం టుంది. కంపెనీలో సరైన యంత్ర పరికరాలు లేకుండా, జంతు కళేభరాల నుంచి ఉత్పత్తులు తయారు చేయడం వల్లనే దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయమై సంబంధిత శాఖల ఆధ్వర్యంలో కంపెనీ నిర్వహణపై నివేధిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు పరిశ్ర మల శాఖ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా కంపెనీలో తయారు చేస్తున్న ఉత్తత్తుల నమూనాలను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా పొల్యూషన్ బోర్డు అధికారులు ఇచ్చే నివేధిక ఆధారంగానే కంపెనీ పై చర్యలు ఉంటాయని ఆయన వివరణ ఇచ్చారు.



కంపెనీని సందర్శించి నమూనాలు సేకరిస్తున్న అధికారులు

అర్హులందరికీ గృహజ్యోతి పథకం : కలెక్టర్

కొడంగల్‌లో అభివృద్ధి పనులపై అధికారులతో వాకబు చేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, జూలై 20ప్రభాతవార్త గృహజ్యోతి ద్వారా అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకకు సూచించారు. శనివారం కొడంగల్ మున్సిపలిటీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని హనుమాన్ దేవాలయ సమీపంలోని వడ్డర్‌గల్లీలోని ఒక కుటుంబానికి సంభందించిన వ్యక్తులను గృహజ్యోతి పథకంలోభాగంగా విద్యుత్ జీరో బిల్లు, గాస్ సిలెండర్ సబ్సిడీపై అడిగి తెలుసుకున్నారు. దీనికి లబ్దిదారులు విద్యుత్ జీరో బిల్లు వస్తుందని కలెక్టర్‌కు తెలిపారు. గ్యాస్ సబ్సిడీకి సంభందించి బ్యాంకు ఖాతాల్లో చూసుకోవాలని వారికి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో నిర్మించిన రోడ్లు, మురుగుకాల్వలను పరిశీలించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనాన్ని సందర్శించి పనులను వేగవంతం చేసి వాడుకలోకి వచ్చే విధంగా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల వివరాలను సంభందిత ఇంజనీర్ల ద్వారా క్షుణ్ణంగా అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యటనలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

కొడంగల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఐబిలో వారు కలెక్టర్‌కు పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీస్‌హౌసింగ్ కార్పో రేషన్ చైర్మేన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినగురునాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టుబడిన మద్యం ధ్వంసం

పట్టు బడిన మద్యంను ధ్వంసం చేస్తున్న పోలీసులు

శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో బెల్టుషాపుల నుంచి ఏడాది నుంచి ఇప్పటి వరకు పట్టుబడిన సుమారు 690లీటర్ల మద్యంను (లిక్కర్) ధ్వంసం చేసినట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏడాది నుంచి పట్టుబడిన 63 ఎక్సైజ్ ఆక్ట్ కేసులకు సంబంధించిన మద్యంను ధ్వంసం చేయటం జరిగిందన్నారు. ఎక్సైజ్ అడిషనల్ సూపరిండెంట్ మాదవయ్య పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీస్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని మద్యంను ధ్వంసం చేశారు. అక్రమంగ మద్యంను బెల్టుషాపుల వారు అమ్ముతుండటంతో దాడులు చేసి మద్యంను స్వాధీనం చేసుకోవటం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎఇఎస్ మాదవయ్య పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్న ఆ మద్యంను ధ్వంసం చేశారు. ఏడాది నుంచి బెల్టుషాపులపై దాడులు చేసి 63కేసులు నమోదు చేశామని స్వాధీనం చేసుకున్న ఆ మద్యంను ధ్వంసం చేశామన్నారు. దీనిలో ఇఎఎస్, శామీర్‌పేట సిఐలతో పాటు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంగల విద్యార్థులను తయారు చేయాలి

మేడ్చల్ ఐటిఐని సందర్శించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, జూలై 20. ప్రభాతవార్త : నైపుణ్యత గల విద్యార్థులను తయారు చేసి వారికి ఉపాధి లభించే విదంగా శిక్షణ అందిచాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటిఐని శనివారం జిల్లా కలెక్టర్ గౌతమ్ సందిర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐలోని వివిద ట్రేడ్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిద ట్రేడ్‌ల్లో ట్రైనింగ్, ఐటిఐలో చేపట్టిన పలు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు ఐటిఐ సిబ్బంది వివరించారు. ట్రైనీ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంరగాల్లోని ఉపాధి అవకాశాల గురించి కలెక్టర్‌కు తెలియజేశారు. జిల్లాలోని అప్రెంటీస్ షిప్ కన్వీనర్‌గా మేడ్చల్ ఐటిఐ వివరిస్తున్నదని, ప్రతి సంవత్సరం 1800 మందికి పైగా ట్రైనీలు అప్రెంటీస్ షిప్ పూర్తి చేసుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ విద్యార్థులకు భవిష్యత్ బాగా ఉంటుందని, ఐటిఐలో స్కిల్ విద్యార్థులను తయారు చేసి పింపించాలని తెలిపారు. మేడ్చల్ ఐటి ఐలో నూతనంగా ప్రారంభిస్తున్న సేవింగ్ టెక్నాలజీ (ట్రైలరింగ్), ఫుడ్ టెక్నాలజీ ట్రేడ్‌లు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయలని తెలిపారు.

మేడ్చల్ ఐటిఐను సందర్శించిన కలెక్టర్ గౌతమ్

కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్స్‌పల్ హనుమా నాయక్, పూర్వపు ప్రిన్సిపల్ శైలజ, మేడ్చల్ తహసీల్దార్ శైలజ, ఎంప్లాయిమెంట్ అధికారి నిర్మళ, ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగభృతి చెల్లించాలి

ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త: నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా విస్మరించడం తగదని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద శనివారం జరిగిన బిజెవైఎం 'నిరుద్యోగ మహాధర్నా' కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం గద్దెనెక్కిందని హామీల అమలుపై ప్రశ్నించిన నిరుద్యోగ యువతను అవహేళన చేస్తూ నిర్బంధాలకు గురి చేసు ందని వారు విమర్శించారు. నిరుద్యోగులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ ఝుళిపిస్తూ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా యువమోర్చ మహాధర్నా చేపట్టిందని తెలిపారు. 2023 మే నెలలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000లు నిరుద్యోగభృతి చెల్లించాలని, తెలంగాణాలోని విద్య, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యూత్ కమీషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని ఋణమాఫీ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరిస్తుందని విమర్శించారు.

నిరుద్యోగ మహాధర్నాలో పాల్గొన్న విక్రమ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి

విద్యారంగానికి సిఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జులై 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఆశ్రమ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే హాస్టల్ వార్డెన్ ఇంఛార్జి ప్రిన్సిపల్ బాలరాజు, టీచర్స్‌తో కలిసి ప్రతి క్లాస్‌రూమ్ తిరిగి విద్యార్థులతు ముఖాముఖి మాట్లాడి స్టడీస్ గురించి మాట్లాడారు. స్కూల్ సమస్యలు, విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం హాస్టల్ హెచ్ ఎం వార్డెన్, టీచర్స్‌తో సమావేశం అయ్యి విద్యార్థుల భవిష్యత్ కోసం తగు సూచనలు చేయడం జరిగింది. వార్డెన్ హెచ్ఎం టీచర్స్‌ను పిల్లల బాగు కోసం పని చేయాలని వారు అశ్రద్ధగా ఉండకూడదని మనలను నమ్మి వాళ్ళ అమ్మ నాన్నలు ఇక్కడ వదిలి వెళ్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని విద్యార్థుల కోసం హాస్టల్ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేస్తానని వారన్నారు. హాస్టల్‌లో 450 మంది పిల్లలు ఉంటే పాడుకోవడానికి తగు రూమ్స్ లేవని రూమ్స్ మంజూరికి తగు డబ్బులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనం తరం విద్యార్థులకు వండుతున్న ఆహారాన్ని వంట గదిని పరిశీలించి విద్యా ర్థులకు మంచి ఆహారాన్ని అందించాలని వార్డెన్‌కు సూచిం చారు. కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బిక్యనాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హీరాసింగ్ నాయక్, జవహర్‌లాల్, భాస్కర్‌రెడ్డి, జాంగిర్, శేఖర్, తులసిరామ్, సుబుద్దిన్, స్టాలిన్ కిషన్, అమర్‌సింగ్, రాము, అమ్మ, భగత్, రాందాస్, పీటర్, విజయ్ పాల్గొన్నారు.

ప్రజలంతా స్వచ్ఛందంగా మొక్కలు నాటుకోవాలి : పద్మావతి యాదవ్

బండ్లగూడ కార్పోరేషన్‌లోని 7.వ,డివిజన్‌లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్.

నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త : ప్రజలంతా తమ ఇళ్ల ముందు స్వచ్ఛందంగా మొక్కలు నాటుకోవాలని బండ్లగూడ జాగీర్ 7.వ,కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం తన వార్డు పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. అలాగే ఇంటిలోని బైర్లు, కుండీలలో నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన తల్లిదండ్రులు, బిడ్డల పేర్లపై మొక్కలు నాటుకోవాలని, వాటిని మూడేళ్ల పాటు సంరక్షిస్తే అవి మనకు జీవితాంతం ప్రాణ వాయువును ఇస్తాయని తెలిపారు. వాతావరణంలోని కాలుష్యంను తగ్గించాలంటే విధిగా అందరం మొక్కలు పెంచాలని సూచించారు. పూర్వం ప్రతీ ఇంటి ముందు ప్రాణ వాయువునిచ్చే ఐదారు చెట్లు ఉండేవని, ఇప్పుడు చెడు వాయువులను విడుదల చేసే ఐదారు వాహనాలుంటున్నాయన్నారు. మన పూర్వీకులు నాటిన చెట్లు నరికి వేస్తూ, కొత్తవి నాటకపోవడం వలన వాతావరణంలో కాలుష్యం పెరిగి సకాలంలో వర్షాలు కురువడం లేదని, భూతాపం పెరిగి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ నీటి మట్టం పెరుగులన్నా, సకాలంలో వర్షాలు కురువాలన్నా, కాలుష్యంను తగ్గించుకోవాలన్నా అందరం విధిగా మొక్కలు నాటుకోవాలని పద్మావతి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజే యాదవ్, వెంకటేష్ యాదవ్, ఇమ్రాన్, బ్రహ్మారెడ్డి, మల్లారెడ్డి, కేశవ, సురేష్, అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త : ఐదేళ్ల పాటు మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను శనివారం పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ సమాజోద్ధారకులను తయారు చేసే బాధ్యత గురువులదని పేర్కొన్నారు. చిన్నారులకు అక్షరాలు దిద్దించి, మన చరిత్ర, పోటీ చదువులు, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవ భావం, ఆపదలలో ఉన్నవారిని ఆదుకోవాలన్న సద్గుణాలను ఉపాధ్యాయులే ఒంటబట్టిస్తారన్నారు. మంచి సమాజం ఉందంటే అందుకు కారణంగా ఉపాధ్యాయుడేనని తెలిపారు. నిత్య విద్యార్థిగా రోజూ కొత్త విషయాలు తెలుసుకొని, పాఠ్య పుస్తకాలలోని అంశాలను చదువుకొని విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధనలు చేసే వారు ఉపాధ్యాయులన్నారు. బాలల వ్యక్తిత్వ వికాసంతో పాటు మంచి చదువును చెప్పే ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుంటే గుండెలు బరువెక్కుతాయన్నారు. మణికొండ పాఠశాలలో ఐదేళ్ల పాటు పనిచేసి, అదనపు తరగతులు విద్యార్థులకు బోధించి ఉత్తీర్ణతా శాతంను పెంచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నామని నరేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంత్ చౌహాన్, ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నాయకులు బీరప్ప,ఏర్పులకుమార్, గంగాధర్, శ్రవణ్, రాజేష్ పాల్గొన్నారు.

మన సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలి

బోనాల వేడుకలు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ విద్యార్థులు

ముషీరాబాద్, జూలై 20, ప్రభాతవార్త: మన సంస్కృతి, సాంప్రదాయాలను చిన్నతనం నుండే పిల్లలకు నేర్పించాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్, ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ నందు విద్యార్థులతో బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మన పండుగల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉందని, అటువంటి పండుగలు మరుగున పడకుండా కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ఇంగ్లీష్ యూనియన్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని పండుగల పట్ల అవగాహన కల్పిస్తూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలను, జాతీయ వేడుకలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయాల కమిటీల ప్రతినిధులకు చెక్కులు పంపిణీ

పాతబస్తీలోని దేవాలయాల కమిటిల ప్రతినిధులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చార్మినార్,జూలై 20 ప్రభాతవార్త : ఆషాడ మాసం సందర్భంగా శనివారం మీరాలంమండిలో రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ,అసిస్టెంట్ కమిషనర్ బాలాజీతో పాటు చార్మినార్ మండలం తహసీల్దార్ నిహారికలు కలిసి పాతబస్తీలోని పలు దేవాలయాల కమిటి ప్రతినిధులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య,ప్రతినిధులు,రాకేష్ తివారీ,మధుసూధన్ యాదవ్,అనంతోజ్ హంసరాజ్,కె.ఎస్.ఆనంద్‌రావు,కైలాస్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రముఖ కథా రచయిత్రి డా.మృణాళినికి ఆత్మీయ సత్కారం

చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త: రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ప్రముఖ కథా రచయిత్రి డాక్టర్ సి.మృణాళికి ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని 26న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించబోతున్నట్లు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి వివరించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పూర్వసలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై సత్కరించే ఈ సభకు దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షత వహిస్తారని, కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 'సంగీత సాహిత్య సమలంకృతే' పేరుతో సినారె సినీగీత విభావరి ఉంటుందని, ఎం.వి.రమణకుమారి స్వరసారథ్యంలో గాయనీ గాయకులు ఎంఆర్.శశిరేఖ, స్వర్ణమంగళంపల్లి, పి.విజ యకుమార్, ఎన్.బి.ఖాసీమ్, వి.ప్రభాకరరావు, అంబాదాస్, కె.సుధాకర్ గానం చేస్తారని, వ్యాఖ్యాతగా ఎం.ఆనంద్ వ్యవహరిస్తారన్నారు.

బ్రాహ్మణులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సైఫాబాద్, జులై 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను నిర్లక్ష్యం చేయడం తగదని బిజెపి నాయకురాలు మాధవీలత చెప్పారు. బ్రాహ్మణులకు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేయరాదని సూచించారు. బిజెపి తెలంగాణ ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బ్రాహ్మణుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వివేకానంద విదేశీ విద్య పథకం కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ విద్యకు అవకాశం కల్పించి ఒక్క ఏడాదికి మాత్రమే ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించిందని, ఆ తరువాత డబ్బులు చెల్లించకుండా వదిలి వేయడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, తక్షణమే రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ స్థితిగతులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, చిన్న వ్యాపారాలు చేసుకునే మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, పురోహిత, దూపదీప నైవేద్య పథకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌కు పూర్తి స్థాయిలో

సమావేశంలో మాట్లాడుతున్న మాధవీలత

నిధులు కేటాయించాలని, మ్యానిఫెస్టోలో పేర్కొన్న పథకాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా అఖిల భారత బ్రాహ్మణ అర్చక సేవ సమాఖ్య అధ్యక్షుడు రాహుల్ దేశ్ పాండే ఈ సమావేశంపై అగ్రహం వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల సమావేశం అని చెప్పి ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం అన్యాయమని ఆయన ప్రశ్నించారు. దీంతో సమావేశంలో కొద్ది సేపు ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సమావేశానికి సెల్ కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నా వజుల అధ్యక్షత వహించగా, వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు మంగపతిరావు, విజయసాయి, గీతామూర్తి, విజయలక్ష్మి , శర్మ, కప్పర ప్రసాద్, రాజేశ్వరశర్మ, భాస్కరభట్ల రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికల నిర్మాణానికి కృషి

-రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపన్ జాన్

చైర్మన్ దీపన్ జాన్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ బృందం

చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంతో పాటు చుట్టు ప్రాంతాలలో క్రిస్టియన్‌లకు సంబంధించి స్మశాన వాటికలను ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపన్ జాన్ హామీ ఇచ్చారు. త్వరలోనే పరిష్కరిస్తానని చెబుతూ, రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. శనివారం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ (టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో టిసిసిబిజి కమిటీ సభ్యులతో కలిసి దీపక్ జాన్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బిషప్ సింగం, పిఎస్.సురేశ్ మనోహర్, రెవరెండ్ నవీన్, రెవరెండ్ జైసన్, ప్రభాకర్, బెనోనీ రిచర్డ్, ప్రేమ్‌సాగర్, ప్రమోద్, కెన్నడీ, సంజీద్ దేను తదితరులు పాల్గొన్నారు.

హెబ్రోన్‌చర్చ్ గవర్నింగ్‌బాడీ ప్రతినిధి మోహన్ బెన్‌రాజ్ మృతి

చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన హెబ్రోన్ సొసైటీ గవర్నింగ్ బాడీ కోశాధికారి, సంఘం పెద్దదిక్కు బ్రదర్ మోహన్ బెన్‌రాజ్(78) తీవ్ర అనారోగ్యంతో గాంధీనగర్‌లో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య ఫిబీ, కుమార్తె షైనీ, అల్లుడు జోయల్ ఉన్నారు. అనంతపురం, హిందూపూర్‌కు చెందిన మల్లెల కృష్ణారావు-సరోజీనిల ప్రథమ కుమారుడు అయిన బెన్‌రాజ్ 1963లో ఏసుక్రీస్తును తన సొంత రక్షకునిగా స్వీకరించిన తర్వాత నంద్యాలలో దైవజనుడు సహోదరుడు భర్మజోసెఫ్ వద్ద ఆత్మీయ తర్ఫీదు పొందారు. ఉద్యోగరీత్య విజయవాడ, ఢిల్లీ, హైదరాబాద్‌లో పనిచేసిన అనంతరం కొంతకాలం బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియాలో పనిచేశారు. 1978 జూన్ 10న బ్రదర్ భక్తసింగ్ జతపనివారు అయిన బ్రదర్ అగస్టిన్ చిన్న కుమార్తె ఫిబీతో వివాహం జరిగింది. నాటి నుంచి గాంధీనగర్‌లో అర్చన అపార్ట్‌మెంట్‌లో ఉంటూ దైవ పరిచయంతో పాటు హెబ్రోన్ గవర్నింగ్ బాడీ కోశాధికారిగా సేవలందిస్తున్నారు. బెన్‌రాజ్ మృతి చెందిన వార్త తెలుసుకున్న దైవసేవకులు, విశ్వాసులు, కుటుంబ సభ్యులు హెబ్రోన్ చర్చ్‌కు వచ్చారు. భక్తుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం నారాయణగూడలోని క్రైస్తవ సమాదులతోటలో భూస్థాపన కార్యక్రమంల(అంత్యక్రియలు) సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆయన మృతి పట్ల సొసైటీ చైర్మన్ దైవసేవకుడు బ్రదర్ జోసెఫ్ పి.కురియన్‌తో పాటు గవర్నింగ్ బాడీ ప్రతినిధులు ఆర్.పీటరాచారి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో దైవసేవకులు, విశ్వాసులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రొ.కోదండరాంను కలిసిన ఒ.యూ అధ్యాపకులు

ప్రొ.కొదండరాంతో తమ సమస్యలను తెలియజేస్తున్న ఒ.యూ కాంట్రాక్ట్ అధ్యాపకులు

తార్నాక, జులై 20 ప్రభాతవార్త: యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం ద్వార కృషి చేయాలని ప్రొ.కొదండరాంను ఒ.యూ అధ్యాపకులు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీల సమస్యలపై విద్యావేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమావేశం అయిన సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సమస్య ఉందని విద్యావేత్తలు తెలిపిన సందర్భంగా ప్రొ.కొదండరాంకు అభినందనలు తెలిపారు. గత రెండు దశాబ్దలుగా పనిచేస్తున్న కాట్రాక్ట్ అధ్యాపకులకు సరైన వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక సమస్యలతో ఉన్నారని సీఎంకు విద్యావేత్తలు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. అధ్యాపకులకు ఉద్యోగ భద్రతతో కూడిన మేలు జరుగాలని ఈ విషయాన్ని సుప్రీం కోర్టు కూడా సమర్థిస్తూ తీర్పు ఇచ్చి కారణంగా తప్పని సరిగా వారికి ఒక న్యాయం చేయాలని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరో సారి అధ్యాపకుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లుతామని ఈ సందర్భంగా ప్రొ.కొదండరాం తెలిపారని అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (కాంట్రాక్ట్) రాష్ట్ర అధ్యక్షులు డా. ఎ.పరుశరాం, వర్కింగ్ ప్రసిడెంట్ డా. కరుణాకర్ రావు, డా. సాదు రాజేస్, డా. ఎల్. జితేందర్, డా. మాదసి కనకయ్య, డా. ఆనంద్, డా. అర్జున్, డా. విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో భారతదేశానికి అనేక సవాళ్ళు

-మాజీ హెల్త్ సెక్రటరీ సుజాతారావు

పంజగుట్ట, జూలై 20 (ప్రభాతవార్త): వైద్యరంగంలో భారతదేశం అనేక సవాళ్ళను ఎదుర్కొంటుందని కానీ మన భారత వైద్యరంగ నిపుణులు వాటిని సమర్థవంతంగాఎదుర్కొంటున్నారని భారతదేశ మాజీ ఆరోగ్య శాఖ కార్యదర్శి సుజాతారావు వ్యాఖ్యానించారు. శనివారం బంజారాహిల్స్‌లో డాక్టర్స్ కాలింగ్ పుస్తకావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా 2018 లో మృతి చెందిన మాజీవైద్యాధికారి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుని వైద్య సేవలను కిందిస్థాయి వరకు తీసుకుపోవాలని సూచించారు. టెలీమెడిసిన్ సేవలు అందరూ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇపుడు ఇండియా ఎదుర్కొంటున్న ఛాలెంజ్‌లను పుస్తక రచయిత ఎపుడో గుర్తించి అందులో పొందుపరచడం విశేషమన్నారు.జీవనవిధానం మార్చుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చన్నారు. రోగి క్రమం తప్పకుండా మందులు వాడి ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకోవడం ద్వారా జీవితం కాలం పెంచుకోవచ్చన్నారు. వ్యాధులు ముదరకుండా చికిత్సలు చేయించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.పెరిగిన టెక్నాలజీ విధానంలో టెలీ మెడిసిన్ విధానంలో వైద్యులు మంచిఫలితాలు సాధిస్తున్నారన్నారు.డిమాండ్‌కు తగినంతగా రోగులు అవగాహన కలిగిన సర్జన్స్‌ను సంప్రదించకపోవడంతో ఎక్కువమరణాలు సంభవిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.రంగారావు రచించిన డాక్టర్ కాలింగ్ అనే పుస్తకాన్నిప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి హరీష్ అయ్యర్,వెంకట్ చెంగేవల్లి,శ్రీనాథ్‌రెడ్డి రంగారావు కుటుంబ సభ్యులు,సన్నిహితులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

-రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 11వ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న ఎంపీ అనిల్‌కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ముషీరాబాద్, జూలై 20, ప్రభాతవార్త: ఆర్యవైశ్యల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. శనివారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య ఫెడరేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, టీపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలతో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదానం చేసిన వివిధ జిల్లాల నఉండి వచ్చిన వంద మందిని వారు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ముషీరాబాద్ నియోజకవర్గ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంజి రాజమౌళి గుప్తా, కటకం శ్రీనివాస్ సరస్వతి టెంపుల్ వర్గల్ ఛైర్మన్ చంద్రశేఖర సిద్ధాంతి, ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్,కొడిపాక నారాయణ, ముత్యాల సత్య, శ్రీధర్, గుండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎంపి మల్లు రవి

మెట్టు సాయికుమార్‌ను సన్మానిస్తున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి.

మెహిదీపట్నం, జులై 20, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఎం.పి మల్లు రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఏదో ఒక రోజు తప్పకుండ గుర్తింపు లభిస్తుందన్నారు. తెలంగాణ మత్స్య సొసైటీ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మెట్టు సాయికుమార్‌కు శనివారం మాసబ్‌ట్యాంక్ మత్స్య భవన్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమంతో పాటు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పి మల్లు రవి, భువనగిరి ఎం.పి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ, టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ రియాజ్, నిర్మాలా జగ్గారెడ్డిలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం మల్లు రవి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖకు అత్యధికంగా నిధులను విడుదల చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో వివిద జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మత్స్య సొసైటీ సభ్యులు, ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు.

విదేశాలలో చదువుకోవాలనుకునే వారికి మంచి అవకాశాలు..

-సరైన పద్ధతిలో వెళితే అక్కడ ఇబ్బందులు ఎదురుకావు

-వెబ్‌స్టర్ యూనివర్శిటీ డైరక్టర్ ఇన్ రిక్రూట్‌మెంట్ అమెరికా జేమ్స్ వైగస్ వెల్లడి

పంజగుట్ట, జూలై 20 (ప్రభాతవార్త): విదేశాలలలో చదువుకుని ఉద్యోగం సంపాదించాతనుకునే విద్యార్థులకు సరైన అవగాహన లేపోవడం వల్లనే అక్కడకు వెళ్ళి ఇబ్బందులు పడుతున్నారని, తల్లిదండ్రులు కూడా విదేశాలకు పంపాలంటే సరైన అవగాహన లేక భయపడుతుంటారని అలాంటివారికోసమే ఇండియాలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అమెరికాకు చెందిన వెబ్‌స్టర్ యూనివర్శిటీ ప్రతినిధిజేమ్స్ వైగస్ వెల్లడించారు. శనివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య చదివి విదేశాలలో ఉద్యోగం సంపాదించి ముఖ్యంగా అమెరికాలో సెటిల్ అవడానికి మంచి విద్య, ఉపాది అవకాశాలుమెండుగా ఉన్నాయన్నారు. ఇండియాలో ఒక ఉన్నత విద్య చదవడానికి ఎంత ఖర్చు అవుతుందో అమెరికాలో కూడా కాస్తఅటూ ఇటూగా అంతే అవుతుందని తెలిపారు. అమెరికాలో చదువుకోవడానికి, తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేవిధంగావెబ్‌స్టన్ విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రణాళికను తయారు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యార్థి చదుకుకోవడానికి విదేశాలలోలభించే స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించడంతో పాటు వీసా ప్రాసెస్ దగ్గర నుండి అన్ని విధాలా తాము సహాయ సహకారాలుఅందిస్తామని తెలిపారు. తమకు అమెరికాలో మూడు రాష్ట్రాలలో క్యాంపస్‌లున్నాయని, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఇక్కడతాము విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు.తమ వద్దకు వచ్చిన వారికి సరైన విద్యను అందించడంతో పాటు చదువు అయిపోయిన తర్వాత ఉద్యోగం ఎలా సంపాదించాలనే విషయంలో కూడా విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడంతోపాటు గైడెన్స్ కూడా అందించడం జరుగుతుందన్నారు.

సమావేశంలో అసిస్టంట్ వైస్ ప్రెసిడెంట్ సమ్రత్‌రాయ్ చౌధురి తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్ సాగర్ కట్టమైసమ్మకు మేయర్ లతాగౌడ్ పూజలు

నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త : వేగంగా హిమాయత్ సాగర్ జలాశయం నిండేలా భారీ వర్షాలు కురిపించాలని కోరుతూ కట్టమైసమ్మ అమ్మవారికి బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నా, ఇప్పటి వరకు ఆశించిన వర్షాలు కురువలేదని, హిమాయత్ సాగర్ జలాశయంలోకి ఒక్క చుక్క కొత్త నీరు వచ్చి చేరలేదన్నారు. దశాబ్దాలుగా రాజధాని హైదరాబాద్ ప్రజల దాహార్థిని తీరుస్తున్న హిమాయత్ సాగర్ జలాశయం నిండేలా భారీ వర్షాలు కురిపించాలని జలాశయం కట్టపై ఉన్న మహిమాన్విత మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు నిండుగా ఉంటే గండిపేట మండలంలోని అన్ని గ్రామాలలో బోర్లలో నీరుంటుందన్నారు. వీటిలో నీరు తగ్గితే ఇళ్లల్లోని బోర్లు వట్టిపోయి ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు.

హిమాయత్ సాగర్ జలాశయం కట్టపై ఉన్న మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన బండ్లగూడ జాగీర్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ తదితరులు.

ప్రజలను నీటి ఇబ్బందుల నుంచి తప్పించాలంటే భారీగా వర్షాలు కురిసి, జలాశయాలన్నీ నిండుకుండల్లా మారాల్సిన అవసరం ఉందని, అందుకే అమ్మవారికి పూజలు చేశామని వివరించారు. ఈ పూజలు నిర్వహించిన వారిలో కార్పోరేటర్లు ముద్దం రాము, ప్రశాంత్ నాయక్, అస్లాం, నాయకులు గోపాల్ ముదిరాజ్, నరేందర్‌బాబు, సయ్యద్ ఖాజా, టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒ.య

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయిస్తున్న భాగ్యలక్ష్మి

కేశంపేట,జూలై20, ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని పోమపల్లి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కే ంద్రంలో చిన్నారులకు బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు భాగ్య లక్ష్మి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ సూపర్‌వైజర్ దివ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు పిల్లలకు అందిస్తున్న సేవల ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులచేత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం చిన్నారులచే సరస్వతి నామాన్ని లిచించారు. ఈ కార్యక్ర మంలో ఆశా కార్యకర్త పద్మ చిన్నారుల తల్లులు కృష్ణవేణి పద్మ గాయ త్రి మమత అచల యాదమ్మ ఉమాదేవి బాలమణి సుగుణ విద్యా ర్థుల తల్లిదం డ్రులు మహిళలు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో ...

తలకొండపల్లి,జూలై20, ప్రభాతవార్త: ఆమనగల్ ప్రాజెక్టు తలకొండపల్లి మండంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం తలకొండపల్లి అంగన్‌వాడీ కేంద్రాలు 1,2 లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అమ్మమాట అంగన్‌వాడీ బాట ముఖ్య ఉద్దేశం మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్ వాడీ కేంద్రంలో చేర్చుకుని ఆటపాటల ద్వారా వారికి విద్యను అందిం చడం. కొత్త సిలబస్ మరియు కరికులం ప్రియదర్శినిని ఉపయోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడంపై తలకొండపల్లి సూపర్‌వై జర్ మమత తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగ్ వాడీ టీచర్లు ఆయాలు గ్రామస్తులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

ఫోటో ఎక్స్‌పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

తలకొండపల్లి,జూలై20, ప్రభాతవార్త: తలకొండపల్లి ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. మండల కే ంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ 26 నుంచి 28 వరకు హైదరాబాద్ ఎల్బీనగర్ లోపోటో ఎక్స్‌పో గోడపత్రికను తలకొండపల్లి మండల యూనియన్ ఆధ్వర్యంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు నరసిం హ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్ మండలంలోని ప్రతి ఒక్క ఫోటోగ్రా ఫర్ పాల్గొని ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు నరసింహ ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారులు రమేష్ విజయ్ గౌరవ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి రావుఫ్ రంగా ఆంజనేయులు మహేష్ కిరణ్ వేణు శీను తదితరులు పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యుడి ఔదార్యం

చిన్నారులకు పలకలు బలపాలు అందజేత

చిన్నారులకు పలకలు బలపాలు అందజేస్తున్న సుక్యనాయక్

నందిగామ,జూలై 20, ప్రభాతవార్త: నందిగామ మండలం మేకగూడలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తాజా మాజీ వార్డు సభ్యుడు సుక్యనాయక్ 35 మంది చిన్నారులకు పలకలు బల పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు కారోబార్ బాల్‌రెడ్డి ఖాదర్ నజీర్ అభిజ్ కుమార్ శ్రీశైలం గ్రామమహిళా సంఘం అధ్యక్షు రాలు స్వప్న అంగన్‌వాడీ టీచర్ సువర్ణ మంజుల తదితరులు పాల్గొ న్నారు. చిన్నారుల చదువుల కోసం చేయూత నందించిన సుక్యనా యక్‌ను గ్రామస్తులు అభినందించారు.

పేదవిద్యార్థులకు అండగా ఉంటాం

ఫౌండేషన్ సభ్యులు సూర్యనాయక్

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న సూర్యనాయక్

మాడ్గుల,జూలై20,ప్రభాతవార్త: పేదవిద్యార్థులకు అండగా ఉంటామని శ్రీకేశ్య నాయక్ ఫౌండేషన్ సభ్యులు విస్లావత్ సూర్యనాయక్ అన్నారు. మాడ్గుల మండలంలోని పల్లెతాండ,సుద్దపల్లి,అసిరెడ్డిపల్లి ,ఆర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదుతున్న విదార్థులకు బ్యాగులు, నోటుబుక్స్, ఫ్యాడ్స్,స్టేషనరి కిట్స్ అంజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పేద విద్యార్థుల కోసం కేశ్యనాయక్ ఫౌండేషన్ ముం దుటుందన్నారు. తన తండ్రి విస్తావత్ కేశ్యనాయక్ ఆర్కపల్లి ఎంపిటీసీ సభ్యులు,గిరిజన,బడుగు బలహీన వర్గల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు అయన తెలిపారు.అయన బాటలోనే తనపరిదిలో ఉన్నంత వరకు పేదపజలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.విద్యాతోనే ప్రజల మనుగడ ఉంటుందని అందుకే విద్యార్థులకు అవసరం అయిన సమగ్రి అందిస్తున్నటు తెలిపారు.మునుముందు పేద విద్యార్థులకు మా ఫౌండేషన్ ద్వార సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు శశికళ,ఆంజనేయులు, నానునాయక్,హున్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన సబావత్ రాజేందర్

తలకొండపల్లి, జూలై 20. ప్రభాతవార్త ః తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్కాస్ తాండకు చెందిన సీని యర్ కా ంగ్రెస్ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మం డల అధ్యక్ష పదవికి శనివారం ఆన్‌లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు.

సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, జులై 20, ప్రభాతవార్త: రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ. రెండు లక్షల పంట రుణమాఫి నిర్ణయం తీసుకోని ఇప్పటికే రూ.లక్షలోపు పంట రుణాలు మాఫి చేసిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచాల మం డలం పరిధిలోని ఆరుట్ల గ్రామపంచాయితీ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.రెండు లక్షల పంటరుణాల మాఫి చేయడం ఇప్పటికు రూ.లక్షలోపు పంట రుణాలుమాఫి కావడం హర్షనియమన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బగ్గరాములు, నాయకులు దాసరమోనిని రమేష్, మార సురేష్, పాండాల యాదయ్య, ఎన్నిధుల సురేష్, వస్పంరి కుమార్, పంబాల బుగ్గరాములు తదితరులున్నారు.

22న చలో కలెక్టరేట్ ముట్టడి

ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డిబిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్

చలో కలెక్టరేట్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఇబ్రహీంపట్నం, జులై 20, ప్రభాతవార్త: విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డిబిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్, వంశీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లోని రూ.8214 కోట్ల స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలమీద ఉన్న శ్రద్ధ విద్యావ్యవస్థపై పెడితే ఎంతో మంది విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని దుయ్యబెట్టారు.

ఎమ్మెల్యే సత్యనారాయణకు సన్మానం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నం, జులై 20, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండలం కేంద్రం లోని వైష్ణవి గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అంకిత ఆసుపత్రి యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంకితా ఆసుపత్రి ఆధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, ఆధిబట్ల మున్సి పాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్‌పర్సన్ బర్ల మంగ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరుల్లు పాల్గొన్నారు.

నేడు గురుపౌర్ణమి ఉత్సవాలు

మర్పల్లి జులై 20 ప్రభాతవార్త : గురుపౌర్ణమి సందర్భంగా నేడు మర్పల్లి మం డలంలో గల సాయిబాబ ఆలయంలో ఉత్సవాలు జరుపుతున్నట్లు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గోనాలని ఆలయ కమిటి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5.15 నిమిషములకు ధ్వజరోహన ,కాకడ హారతి 7.30 సాయిబాబ గారికి మంగలస్నానం ,8.15 నిమిషలకు శ్రీవారికి హొమం,,12.15 మధ్యా హ్న హారతి,తీర్థ ప్రసదములు అన్నధాన కార్యక్రమం,6.15 నిమిషలకు ధూప హారతి,7.30 కి షేశారతి అనంతరం భజన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాని విజయవంతం చెయాలని వారు కోరారు.

వాగులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మేడ్చల్, జూలై 20. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామం లో చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యమైంది. పూడూర్ గ్రామ చెరువు వద్దకు శుక్రవారం చేపలు పట్టడానికి వెళ్లిన ఎర్రోళ్ల సంతోష (29) ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. అతని కోసం శుక్రవారం ఎంత గాలించినా దొరకపోవడంతో తిరిగి శనివారం ఉదయం వెతు గకా అతని మృతదేహం లభ్యమైంది. కాగా మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, జూలై 20. ప్రభాతవార్త ః లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మేడ్చల్ మున్సి పాలిటీలోని 17 వ వార్డుకు చెందిన బొల్లి భాగ్యమ్మకు రూ 27 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం మంజూరయ్యింది. ఈ సహాయం చెక్కును శనివారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్ గౌడ్, మహేష్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం

శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త మూడుచింతలపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు అమ్మ మాట-అంగన్‌వాడి బాట కార్యక్రమంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన మూడుచింతలపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. మూడుచింతలపల్లి సెక్టార్ లేవల్‌లో పిల్లలకు సామూ హిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించటం జరిగిందన్నారు. చిన్నా రులందరిని అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని నిర్వాహకులు కోరారు. విద్యతో పాటు ఫౌష్టికాహారం అందించటం జరుగుతుందని అన్నారు. దీన్ని పిల్ల లు, వారి తల్లిదండ్రులు అంగన్‌వాడి కేంద్రాలకు విచ్చేసి సద్వినియోగం చేసుకో వాలని సంబంధిత అధికారులు సూచించారు. మూ డుచింతలపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఒ ఉదయశ్రీ, శారద, సూపర్‌వైజర్ రేణుక, వివిధ గ్రామాల అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు, ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల సభ్యులు, ఐదేళ్లలోపు పిల్లలు, తల్లిదండ్రులు తపాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తాం : ఎమ్మెల్యే

జిల్లెడు చౌదరిగూడ, జులై 20,(ప్రభాతవార్త): ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు అనేక నూతన పథకాలు అమలు చేసి తీరుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరి గూడ మండలంలోని లాల్‌పహాడ్ నుంచి చౌదరిగూడ వరకు రైతు రుణమాఫి సంబురాల్లో భాగంగ భారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మె ల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండ నెరవేరుస్తుందని అన్నారు. ముఖ్యంగా రైతల కోసం రైతుబరోసా, రైతు రుణమాఫి చేసినట్లు ఆయన వివరించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసిన మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గతంలో ఎప్పుడు లేని విదంగ రుణమాఫి చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోని ప్రజలకు గాంధీ కుటుంబంపై ఎంతో నమ్మకం ఉందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజి జడ్పిటీసి శ్యాంసుం దర్‌రెడ్డి, మాజి ఎంపిపి శివశం కర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, వెంకటనర్సింహారెడ్డి, సయ్యద్ సాదీక్, గోపాల్‌రెడ్డి, రజిత, అన్వర్, చందునాయక్, రవి, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు: చైర్మన్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 20, ప్రభాత వార్త: వర్షాకాల సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని గట్టీ చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించినట్లు చైర్మన్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకుగాను 24 లక్షల రూపాయల నిధులు వెచ్చించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని అన్నారు. బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ పరిధిలోని అన్ని దేవాలయాలు, గుడుల వద్ద ఏర్పాట్లు చేయాలని సమా వేశంలో చర్చించినట్లు తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సభ్యులు సమా వేశంలో కోరినట్లు తెలిపారు. మున్సిపల్‌లో కుక్కల బెడద లేకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ వేమన రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎస్. రవీందర్ గౌడ్, సుర్వీ సుధాలక్ష్మి, అబ్బ వతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సామల శ్రీలత రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అంతర్జాతీయ చెస్ దినోత్సవం

అంతర్జాతీయ చెస్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్ రూరల్, జులై 20 (ప్రభాత వార్త)ః అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ అంతర్జాతీయ చెస్ దినోత్సవం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ చెస్ సమాఖ్య జూలై 20, 1924న అంతర్జాతీయ చెస్ దినోత్సవంగా జరుపుకోవాలనే యునెస్కో సూచన మేరకు అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవో ఆపర్ణకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

షాబాద్, జూలై 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని కుర్వగూడ గ్రామం లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కుర్వగూడ గ్రామస్థులు షాబాద్ ఎంపీడీవో ఆపర్ణకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... గ్రామంలో వీధి దీపాల కొరత ఉందని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామం లో పిచ్చి మొక్కలు పెరగడం వల్ల విషసర్పాలు సంచరిస్తున్నాయని పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. వర్షాలకు నీరు నిలిచే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు.దోమల బెడదకు ఫాగింగ్ చేయించా లన్నారు. గ్రామంలో చీటికి మాటికి విద్యుత్ సరఫరా ఆగిపోతుందని, విద్యుత్ సమస్యతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు దాదె మహేశ్, మల్లేశ్, శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

తూంకుంటలో హోటల్‌ను సీజ్

కృష్ణాహోటల్‌ను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త తూం కుంటలోని కృష్ణాహో టల్‌పై మున్సిపల్ అధికా రులకు వినియోగ దారుల నుంచి ఫిర్యాదు అందటంతో ఆ హోటల్‌ను మున్సిపల్ అధికా రులు సందర్శించి తనిఖీ చేసి సీజ్ చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో రాజీవ్‌రహదారి పక్కనే గల కృష్ణా హోటల్‌లో బిర్యానీలో బొద్దింక వచ్చిందని తూం కుంట మున్సిపల్ కార్యాలయంకు వినియోగదారుడు బి.శ్రీనివాస్‌రెడ్డి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారని దీంతో వెంటనే స్పం దించిన మున్సిపల్ ఆఫీస్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆర్.రేణుక సిబ్బందితో కలిసి సందర్శించి తనిఖీలు చేయగా హోటల్‌లో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేనందున ఆ హోటల్‌ను సీజ్ చేసినట్లు ఆర్ఐ రేణుక పేర్కొన్నా రు. ఆ హోటల్‌లో ఉన్న ఆహారపధార్థాలను కూడ సీజ్ చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో అన్ని హోటల్స్‌ను ఆకస్మికంగ తనిఖీలు చేయటం జరుగుతుం దని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు ప్రసన్న, మౌనిక, బిల్‌కలెక్టర్లు మన్నె కిష్టయ్య, జవాన్లు నరేష్, ప్రవీణ్‌రెడ్డి, జగన్నాధం పాల్గొన్నారు.

మాడ్గుల డైయిరి స్థాయిని పెంచాలి

డిడిని సత్కరిస్తున్న నాయకులు

మాడ్గుల,జూలై20.ప్రభాతవార్త: మాడ్గుల మండలంలో ఉన్న విజయ డైయిరి స్థాయిని పెంచాలని ఆమన్‌గల్లు మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్,మాడ్గుల కాంగ్రెస్ పార్టీ భట్టుకి షన్‌రెడ్డి, డైయిరి చైర్మెన్ బొజ్జ సాయిరెడ్డిలు షాద్‌నగర్ డిప్యూటి డైరెక్టర్ శివాల్కర్ యాదవ్‌ను శనివారం కలిశారు.ఈ సందర్భం గా వారు డిప్యూటి డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.మాడ్గుల విజయ డైయిరి స్థాయి పెంచి పాడి రైతులకు అండగా నిలవలని కోరారు.ప్రస్తుత స్థాయి 8వేయిల లీటర్లు మాత్రమే ఉందన్నారు. మరో 10వేయిల లీటర్ల చిల్లింగ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరా రు. డైయిరి అభివృదికి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

టీచర్లు బోధించిన అంశాలను ఇంటి వద్ద తల్లిదండ్రులు చదివించాలి

వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

కోట్‌పల్లి, జూలై 20, ప్రభాతవార్త; విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన అంశాలను ఇంటి వద్ద పాఠశాలల నుంచి విద్యార్థులు రాగనే తల్లిదండ్రులు చదివించాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు.శనివారం నాడు కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరై అమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అని ముందుగానే ఇవ్వడం జరిగిం దన్నారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఇలాం టి అనేక సౌకర్యాలతో మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలకు పంపే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి పిల్లవానికి కుడా రెండు జతలయూనిఫాంలు పాఠ్యపుస్తకా లు, అలాగే నోట్‌బుక్స్, రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నా రన్నారు. అన్ని సౌకర్యాలతో పాటు అలాగే ఉత్తమమైన అనుభవం నైపుణ్యం కలిగినటువంటి ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుందన్నారు. పదోవ తరగతి విద్యార్థుల 100, శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అమె పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్ర ప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ శాంతమ్మ, ఉమాదేవి, పాఠశాల ఇంచార్జీ ప్రధానో పాధ్యాయులు ఎస్ బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, మోహన్, వెంకట నర్సింహారెడ్డి, తిరుమ లయ్య, మల్లేశం, లక్ష్మణ్, యాస్మిన్‌బేగం, సి,అంజయ్య, బి,యాదవరెడ్డి, ఫాతి మాబేగం, శివప్రసాద్, వెంకటేశం, నవిన్ రాజ్‌కుమార్, శ్రీనివాస్, గోపాల్, విద్యా ర్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

వర్షా కాలంలో విద్యుత్ స్తంభాల తీగలతో జాగ్రత్త

ఏఈ సందీప్ కుమార్

యాచారం జూలై20,ప్రభాతవార్త : వినియోగదారులు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఏఈ సందీప్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలు,పట్టణాలలో ,వ్యసాయయ పొలాల మధ్య ఉన్న కరెంట్ స్తంబాలు తడిగా ఉన్న ఇంటి గొడలు,మోటార్ స్టార్టర్లు,తెగి పడిన తాకరాదని అన్నారు.తడి బట్టలను ఇనుప తీగల మీద ఆర వేయకూడదని,ఏదైనా సమస్య ఉన్నప్పుడు సంబంధిత అధికారులు,సిబ్బందికి సమాచారం ఇవ్వాలని లేదా దగ్గరలో ఉన్న విద్యుత్తు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం :మరి నిరంజన్ రెడ్డి

చెత్తను తొలగిస్తున్న చైర్మన్ నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల జూలై19,ప్రభాతవార్త : ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో బొంగులూరు గ్రామంలోని గంగానగర్ కాలనీలో డ్రైడే

ఇంటింటా ఇన్నోవేటర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఇంటింటా ఇన్నోవేటర్‌లో ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, జులై 20, ప్రభాతవార్త: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడి ముఖ్య అతిథిగా హాజరయి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఒక మంచి కార్యక్రమం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మరుగున పడేసిందని విచారం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఐటిఐ కళాశాలతో పాటు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ కోర్సు కావాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గుర్తు చేశారు. ఇన్నోవేషన్‌ని గుర్తించడంతో పాటు ఆసక్తి ఉన్న యువతి, యువకులను ప్రత్సహించే విధంగా రుణాలు, సహాయం అందించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పరిశోధనలు చేసిన యువకులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. పరిశోధనకు వివరాలను యువకులను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన సహాయం పై చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ శంకర్ సేట్, టిఎస్ఐసి జిల్లా ఇంచార్జి సాయి శ్రీజ, మండల నాయకులు రమేష్ చౌహాన్, దీపక్‌రెడ్డి, పండరి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దత్తగిరిలో గురుపౌర్ణమి వేడుకలు

ఝరాసంగం, జులై 20, ప్రభాతవార్త: ఈ నెల 21వ తారీఖున మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) నేతృత్వంలో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు దత్తగిరి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లాడి వీరేశం తెలిపారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, శ్రీ దత్తాత్రేయ స్వామి అభిషేకం, సామూహిక అనుఘూదేవి వ్రతం, గురుచరిత్ర పారాయణం, రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణాహుతి రథోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆశ్రమానికి చేరుకునే భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ వివరించారు.

జగద్గురువును దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

సదాశివపేట, జులై 20, ప్రభాతవార్త: పట్టణంలోని వీరశైవ సమాజం చౌకి మఠంలో శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర జగద్గురువు 1008 డాక్టర్ చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సాహూహిక ఇష్టలింగార్చన శివ పంచాక్షరి జప యజ్ఞ మహోత్సవంలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు. మహోత్సవంలో కాశీ జగద్గురువును మున్సిపల్ చైర్మన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల, శాలువాతో సత్కరించి ఆశీర్చనాలు అందుకున్నారు. పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం శుభపరిణామమని, కార్యక్రమం నిర్వాహకులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యాభివృద్ధికి పోషకుల సహకారం తప్పనిసరి

జిల్లా విద్యాధికారి రాధా కిషన్

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రాధా కిషన్

పాపన్నపేట, జులై 20, ప్రభాతవార్త: విద్యాభివృద్ధికి పోషకులు సహకారం తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశానికి డిఈఓ రాధా కిషన్ ముఖ్య అతిథిగా హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల క్రమ శిక్షణతో చదువుకునేందుకు తల్లిదండ్రులు సహకారం ఎంతో ఉంటుందన్నారు. ఇంట్లో ప్రశాంతంగా చదువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. టివిలకు విద్యార్థులు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటా చదువుల పంట కార్యక్రమం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అభ్యాసాల సాధన చేయించాలన్నారు. విద్యలో వెనుకంజలో ఉన్న విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సమావేశంలో మండల విద్యాధికారి నీలకంఠం, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశం, నాగరాజు, అంజాగౌడ్, సంగప్ప, ప్రవీణ్, వేణు గోపాల్‌రెడ్డి, రియాజ్, మంగ నర్సింలు, మోహన్‌రావు, యాదయ్య, రమేష్, కృష్ణకాంత్, అనిల్, సుభాష్, పద్మలు పాల్గొన్నారు.

వీడని వాన-ఆనందంలో అన్నదాతలు

పాపన్నపేట, జులై 20, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. మేఘాలు కమ్ముకుని ఉండటం, చిరుజల్లులు కురుస్తుండటంతో ప్రజలు తమ అత్యవసర పనుల కొరకు వర్షంలోనే బయటకు వెళ్లి పనులు ముగించుకుంటున్నారు. వానాకాలం ఆరంభం అయినప్పనుంచి ఇలా నిరంతరంగా వానలు కురిసిన దాఖలాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. వ్యవసాయ పంటలకు అవసరమైన వానలు కురుస్తుండటంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

రోడ్డుపై నీటిని తొలగించిన మున్సిపల్ చైర్మన్

నారాయణఖేడ్ టౌన్, జులై 20, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పట్టణంలోని ప్రధాన రోడ్డుపై, నారాయణఖేడ్ జంట నగరమైన మంగల్‌పేట్‌లో రోడ్లపై నీరు చేరిపోయింది. రోడ్డుపై నిలిచిని నీటిని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌లు దగ్గరుండి నీటిని తొలగించే కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై ఆగిని నీటిని కాలువలు త్రవ్వించి మురికి కాల్వలలోకి పోయేలా తగు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులలో సమస్యలు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని, సమస్యలు పరిష్కరింపచేయిస్తామన్నారు.

సిద్దిపేట పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి జిల్లా పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అయిత అంజయ్య,ప్రధాన కార్యదర్శిగా కోమాండ్ల విక్రంరెడ్డి, కోశాధికారిగా కల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కెమ్మసారం పోచయ్య, నేరేళ్ల కృష్ణమూర్తి,సహాయ కార్యదర్శిలుగా గడ్డం బాలకిషన్, బట్టు శ్రీనివాసరాజు, ఆర్థిక సంఘం సభ్యులుగా చిలుకోటి రాంరెడ్డి, లింగా శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా పోతుల సత్యనారా యణు,దొడ్డ రాజేందర్,సుంచు భూమయ్య, బోరెడ్డి రామచంద్రారెడ్డి, తాళ్ల శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సంధిరెడ్డి యాదిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార వ్యవర్గం మాట్లాడుతూ పబ్లిక్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎంతో చరిత్ర ఉందన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా నాలుగు సంఘాలతో ఏకమైనటువంటి ఈ సంఘం అత్యద్భుతంగా పని చేస్తుందన్నారు.ఎంతో మందికి అదర్శంగా నిలుస్తూ సేవా పరమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కొల్చారం, జూలై20 ప్రభాతవార్త: మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన వారు ఆగస్టు 5వ తేదీలో లోపు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులు రైతుభీమా 2024కు సంబంధించి రెన్యువల్‌లో ఏమైనా తప్పులు ఉన్నా, నామిని పేరును మార్చుకోవాలనుకుంటున్న వారు దరఖాస్తులను సంబంధించి ఈ నెల30వ తేదీలోగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డులోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్(మాంటిసరి పాఠశాల)లో విద్యార్థులకు సఫాయి అప్నా భీమారీ భగావో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న విద్యార్థులకు చేతులు కడిగే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ భోజనం చేయక ముందు చేసిన తర్వాత,మల విసర్జనకు ముందు,తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల తల్లితండ్రులు ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వివరించాలని,నీరునిల్వ ఉంటే జరిగే జరిగే అనర్థాలను వివరించారు. అంతే కాకుండా ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్‌మల్లిఖార్జున్‌గౌడ్,పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్,శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ ఇన్స్పెక్టర్ జాలిగం శంకర్,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటుతదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు అధ్యక్షునిగా ఎల్లయ్య

కోహెడ/హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త జాతీయ మాల మహానాడు సముద్రాల గ్రామ అధ్యక్షునిగా ఆరే ఎల్లయ్యను నియమించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు ప్రకటించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో శనివారం సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెన్న రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆరే ఎల్లయ్య,ఉపాధ్యక్షులుగా ఆరే శ్రీనివాస్,ఆరే బాలయ్య,ప్రధాన కార్యదర్శిగా ఆరే కిషోర్, సంయుక్త(సహాయ) కార్యదర్శిగా ఆరే శ్రావణ్,ప్రచార కార్యదర్శిగా ఆరే శరత్,గౌరవ సలహాదారులుగా ఆరే రవి,కార్యవర్గ సభ్యులుగా ఆరే వెంకటయ్య,ఆరే లక్ష్మయ్య,ఆరే కనుకరాజు,ఆరే మల్లయ్యతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.ఎన్నికైన సభ్యులకు రాజు శుభాకాంక్షలు తెలిపారు.నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా నియమించిన కార్యవర్గ సభ్యులకు,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీల ఎన్నిక

హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల,పట్టణ కమిటీలను శనివారం రోజున పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొమురయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.సంఘం మండల అధ్యక్షులుగా పచ్చిమట్ల రవిందర్‌గౌడ్,మండల ప్రధాన కార్యదర్శిగా మామిడి తిరుపతిగౌడ్,ఉపాధ్యక్షులుగా కిష్టయ్య,కొమురయ్య,మండల సహాయ కార్యదర్శిగా ఎల్లయ్య, మల్లేశం,కోశాధికారిగా సదానందంతో పాటు పట్టణ అధ్యక్షులుగా పూదరి రవిందర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్,కోశాధికారిగా చంనరదమౌళితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో వారికి ఇచ్చిన బాద్యతలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయవ చైర్మెన్ పూదరి లక్ష్మీనారాయణ,పరిశయ్య,రామస్వామి,సమ్మయ్య,లింగయ్య,హరీష్,వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బిజెపి,బిఆర్ఎస్‌కు లేదు

హుస్నాబాద్ జేపసి కన్వినర్ కవ్వ లక్ష్మారెడ్డి

హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త ఇటు దేశంలో అటు రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు రైతులకు చేసిందేమి లేదని హుస్నాబాద్ జాయింట్ యాక్షన్ కమిటి నియోజకవర్గ కన్వినర్ కవ్వ లక్ష్మారెడ్డి విమర్శించారు.శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జేఏసి సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2లక్షల రుణమాఫీ కార్యచరణ మొదలు పెట్టి లక్ష లోపు రుణాలు బ్యాంకులో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మూడు విడతల్లో 2లక్షల రుణమాఫీ చేసేందుకు నిర్ణయించిన ముఖ్యమంత్రి,మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో బిఆర్ఎస్,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలు రైతులకు ఏం చేశారో సమాదానం చెప్పకుండా రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు మేకల వీరన్నయాదవ్,సారయ్య,ప్రభాకర్,ర్పకాష్,తిరుపతి,కొమురయ్య,మల్లేష్,బిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పున:ప్రారంభం ..సంతోషంలో తండా వాసులు

అక్కన్నపేట,జూలై20,ప్రభాతవార్త మండలంలోని పంజాగుట్టతండాలో 15 సంవత్సరాలు నడిచిన ప్రాథమిక పాఠశాలను మూడేళ్ళ క్రితం విద్యార్థులు తక్కువ మంది ఉన్నారని పాఠశాలను రద్దు చేసి అక్కడి విద్యార్థులను మోత్కులపల్లికి తరలించారు. మూడు సంవత్సరాల అనంతరం ఈ ప్రాంత విద్యార్థులకు ఇదే తండాలో విద్య అందించాలనే ఉద్దేశంతో తాజా మాజీ ఉప సర్పంచ్ కవితతిరుపతిలు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా శనివారం నుండి పాఠశాల పున:ప్రారంభించి అధ్యాపకున్ని నియమించడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.మూత పడిన పాఠశాల తిరిగి ప్రారంభం కావడంతో తండాలోని ప్రజలు,కాంగ్రెస్ నాయకులు రాంబాబునాయక్,జూమ్లానాయక్,భాస్కర్‌నాయక్,రాజునాయక్‌తో పాటు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వృత్తి నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తుకు ఆర్థిక భరోసా : కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, జూలై20 ప్రభాతవార్త: యువతీ, యువకులు వృత్తి నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటే వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలోని వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ, యువకులకు కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ఉత్తీర్ణులైన యువతీ, యువకులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆసక్తిగత యువతి, యువకులను ఎంపిక చేసుకొని వివిధ రంగాలలో వారికి శిక్షణ అందించడం జరిగిందని, తద్వారా వారి కుటంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని, శిక్షణ తీసుకున్న యువతీ, యువకులకు వారి ఆసక్తిని బటి ఆ రంగంలో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం బ్యాంకుల ద్వారా లోన్స్ మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి అంశంలో బేసిక్స్ నేర్చుకోవాలని, నూతనంగా అలోచించి ఆ రంగంలో నైపుణ్యత సంపాదించుకోవాలని తెలిపారు. 2022 నుండి ఇప్పటి వరకు మొత్తం 8 బ్యాచ్‌లలో 727 మంది యువతీ, యువకులు వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ప్రతి కోర్సు శిక్షణ కాలం 3 నెలలు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం 6వ, 7వ బ్యాచ్‌లలోని 117 మంది శిక్షణ పూర్తి చేసుకొని ఉత్తీర్ణులైన యువతీ యువకులకు సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. 9వ బ్యాచ్ అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నగరాజు, సెంటర్ ఇంఛార్జి మనీషా, సిబ్బంది రాజు, లలిత, అనిత, సంతోష, రాజేంద్రప్రసాద్, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.

12 మంది పంచాయితీ కార్యదర్శుల బదిలీ

న్యాల్‌కల్, జులై 20, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహించిన 12 గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఇతర మండలాల్లోని పంచాయితీలకు బదిలీ అయినట్లు ఇంచార్జి ఎంపిడిఓ సురేష్ తెలిపారు. మండలంలోని మరియంపూర్‌లో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రవిందర్ కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లికి, హెసెల్లి కార్యదర్శి మల్కాపూర్ నాగభూషణం మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి, కల్బేమల్ కార్యదర్శి నర్సిములు కోహీర్ మండలం పైడిగుమ్మల్ పంచాయితీకి, గణేశ్‌పూర్ కార్యదర్శి ఈశ్వర్ కుమార్ ఝరాసంగం మండలం చీలపల్లి తండాకు, ఖలీల్‌పూర్ కార్యదర్శి జోతిర్మయి ఝరాసంగం మండలం బోరేగావ్‌కు, చిన్గేపల్లి కార్యదర్శి పి రవీందర్ ఝరాసంగం మండలం వనంపల్లికి, రత్నాపూర్ కార్యదర్శి సునిల్‌సింగ్‌ను రాయికోడ్ మండలం జంబ్గి పంచాయితీకి, రుక్మాపూర్ కార్యదర్శి తెలుగు శోభరాణి రాయికోడ్ మండలం సిరూర్ గ్రామానికి, కానిజనవాడ కార్యదర్శి కునదొడ్డి ర్‌రాజ్ వట్‌పల్లి మండలం మేడికొండ పంచాయితీకి బదిలీ అయ్యారన్నారు. మరో ముగ్గురు ఏ మండలానికి బదిలీ అయింది సోమవారం వివరిస్తామన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ

చౌటకూరు, జులై 20, ప్రభాతవార్త: తన సతీమణి మంజుల జన్మదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన పిఆర్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామిరెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం బూట్లు పంపిణి చేశారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న 350 మంది విద్యార్థులకు 2లక్షల 50వేల రూపాయల విలువ చేసే బూట్లను విద్యార్థులకు అందచేశారు.

సభ్యత్వ నమోదును చేపడుతున్న పీఆర్టీయుటీఎస్ నేత గోవర్ధన్‌యాదవ్

పదోన్నతులను సంపూర్ణంగా భర్తీ చేయాలి

పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్

ఆమనగల్లు, జూలై20, ప్రభాతవార్త: పదోన్నతుల్లో మిగిలిపోయిన పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ అన్నారు. పదోన్నతుల విషయంలో ప్రభుత్వం ఉదాసీనత వైఖరిని వీడి సంపూర్ణంగా పూర్తి చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయుటిఎస్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు పగిడి పాల పాండు, మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్, స్థానిక పీఆర్టీయుటిఎస్ సంఘం నేతలతో కలిసి శనివారం జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ చేపట్టారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ బస్టాండ్ పాంశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌యాదవ్ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇవ్వాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలన్నారు. జీఓ నెంబర్ 11,12లను సవరించి బీఈడీ అర్హత కల్గిన ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులకు అర్హత కల్పించి పదివేల పోస్టులను వెంటనే ప్రకటించాలని కోరారు.అదనపు క్యాడర్ పదిని సవరించి జిల్లాకు న్యాయం చేయాలని గోవర్ధన్‌యాదవ్ అన్నారు. 50శాతం ఫిట్‌మెంట్‌తో పీర్సీని ఇవ్వాలని, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్టీయుటిఎస్ డిమాండ్ చేస్తున్నట్లు గోవర్ధన్‌యాదవ్ తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయు నిరంతరం పోరాడుతూనే ఉంటుందని ఆయన అన్నారు. మిగిలిపోయిన పదోన్నతల పోస్టుల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రం, రాష్ట్ర బాధ్యులు చెన్నకేశవరెడ్డి, జంగయ్య, దూసకంటి శ్రీధర్, కసిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటండి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూలై20, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో వృక్షసంపద ప్రధాన పాత్ర పోషిస్తాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలని, అందుకు ఉద్యమ స్ఫూర్తితో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. శనివారం ఆమగనల్లు మండలం మేడిగడ్డ తండా గేటు సమీపంలో జరిగిన వనమహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై స్థానిక అధికారులు ఎంపీడీఓ మాధురి కుసుమ, సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్సై బి. వెంకటేశ్, అటవీశాఖ ఎస్సై వెంకటేశ్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భూమండలంపై రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్న కాలుష్యంతో జీవరాశి మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములం కావాలని, అందుకు అందరం బాధ్యతగా పచ్చదనం పెంపొందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని మొక్కలు నాటుతున్నట్లు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ అనిత,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, విజయ్‌రాథోడ్, మెకానిక్‌బాబా, వడ్డె మల్లేశ్, పులికంటి మైసయ్య, పర్వతాలు, ఖాదర్, కొప్పు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

వనమహోత్సవంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి

ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రజలు తప్పకుండా పాల్గొని మొక్కలను నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 7వ వార్డు పరిధిలోని గాంధీనగర్, గుంటిగూడెంలో శనివారం ప్రజలకు వివిధ రకాల మొక్కలను ఆమె పంపిణీ చేశారు. ఇంటింటికి 5 చొప్పున మొక్కలు పంపిణీ చేస్తున్నామని నాటి సంరక్షించాలని, చెట్లు పెద్దగా పెరిగితే భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వనమహోత్సవంలో పాల్గొని విరివిగా మొక్కలు నాటాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మారుతీ, హరితహారం ఇంచార్జ్ శంభుప్రసాద్, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీగోడ చుట్టూ కంపచెట్ల తొలగింపు

కొడంగల్,జూలై 20ప్రభాతవార్త కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,బాలికల ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ చుట్టూ గల కంపచెట్లను మున్సిపల్ సిబ్బందితో తొలగ